---

పల్లవి: మెల్లగ మెల్లగ తట్టి మేలుకో మేలుకో మంటు తూరుపు వెచ్చగ చేరంగా

సందె సూర్యుడె సూటిగ వచ్చి చిలిపిగ చెంపనె గిచ్చి తలపులు తలుపులు తీయంగా
ఎగిరే పావురం తీరుగా మనసే అంబరం చేరగా కల మేలుకున్నదీ ఇలనేలుతున్నదీ ||పల్లవి||

చిట్ చిట్ చిట్ చిట్ చిట్ చిట్ చిట్ చిట్టి పొట్టి పిచ్చిక చిత్రంగ ఎగిరె రెక్కలు ఎవరిచ్చారు
పట్ పట్ పట్ పట్ పట్ పరుగుల సీతాకోక పదహారు వన్నెలు నీకు ఎవరిచ్చారు
చిన్ని చిన్ని రేకుల పూలన్ని ఆడుకుందాం రమ్మన్నాయి తలలూచి
కొమ్మ మీది కోయిలమ్మ నన్ను చూసి పాడుతోంది గొంతు కాస్త శృతి చేసి
మధుమాసమై ఉంటె ఎద సంతోషమె కద సదా ...అమ్మమ్మా .....
మబ్బుల తలుపుల్లున్న వాకిలి తీసి రమ్మంటోంది నింగి లోగిలి ||పల్లవి||

తుళ్ తుళ్ తుళ్ తుళ్ తుళ్ తుళ్ తుళ్ తుళ్ళి ఉడత మెరుపల్లె ఉరికె వేగం ఎవరిచ్చారు
జల్ జల్ జల్ జల్ జల్ జల్ జల్ పారె ఏరా ఎవరమ్మ నీకీరాగం నేర్పించారు
కొండ తల్లి కోనకిచ్చు పాలేమొ నురుగుల పరుగుల జలపాతం
వాగు మొత్తం తాగే దాక తగ్గదేమొ ఆశగ ఎగిరే పిట్ట దాహం
మధుమాసమై ఉంటె ఎద సంతోషమె కద సద ...అమ్మమ్మా
మబ్బుల తలుపులున్న వాకిలి తీసి రమ్మంటోంది నింగి లోగిలి ||పల్లవి||

సందె సూర్యుడె సూటిగ వచ్చి చిలిపిగ చెంపనె గిచ్చి తలపులు తలుపులు తీయంగా
ఎగిరే పావురం తీరుగా మనసే అంబరం చేరగా కల మేలుకున్నదీ ఇలనేలుతున్నదీ



Contributed By : Pavankumar Akula